**పత్రికాప్రకటన** **కాకినాడ, అక్టోబరు 26, 2019.**

ముంపు నివారణకు డ్రైన్ల పై ఆక్రమణలు తొలగించాలి.

నవంబర్ 7వ తేదీన జిల్లా ఇరిగేషన్ సలహా బోర్డు సమావేశం.

**-- వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు.**

జిల్లాలో పంట పొలాలను ముంపు బారి నుండి కాపాడటానికి డ్రైన్లు మరియు కాలువలపై ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు ఇరిగేషన్ మరియు డ్రైన్ల శాఖల అధికారులకు సూచించారు. శనివారంనాడు కాకినాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ మరియు డ్రైనేజ్ శాఖల అధికారులతో ముంపు నివారణ పై జరిపిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని పలు డ్రైన్లు, కాలువలపై ఉన్న ఆక్రమణల మూలంగా, భారీ వర్షాలు, వరదల మూలంగా పంటలు ముంపుకు గురవుతున్నాయని ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు వెంటనే ఆక్రమణలను తొలగించాలన్నారు. డ్రైన్లు, కాలువలపై ఆక్రమణలను తీవ్రంగా పరిగణించాలని, ఈ మేరకు సంబంధిత ఆక్రమణలదారులకు నోటీసులు జారీ చేసి, వాటిని తొలగించాలన్నారు. ఆక్రణల మూలంగా యండమూరు డ్రైన్, తుల్యభాగ లలో నీటి ప్రవాహం సక్రమంగా జరగట్లేదని మరియు గుర్రపు డెక్క తొలగింపుకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. జిల్లాలోని ఆక్వా ప్రోసెసింగ్ యూనిట్ల ద్వారా నీటి వనరులు కలుషితం కాకుండా కూడా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. కాకినాడ- సామర్లకోట కాలువలో గుర్రపు డెక్కను తొలగించి కాకినాడ ముఖద్వారం వద్ద సుందరీకరణ పనులు చేపట్టాలని కూడా కన్నబాబు సూచించారు. డ్రైన్ల పై ఆక్వా చెరువులు తొలగింపు లో భాగంగా రెవెన్యూ, మత్స్యశాఖల అధికారుల సహకారాన్ని తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఇరిగేషన్ శాఖ ఎస్.ఇ. ఎన్.కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలోని డ్రైన్లు, కాలువలపై 1270 ఆక్రమణలువున్నట్లు గుర్తించామన్నారు. వీటిని తొలగించేందుకు ఆవసరమైన చర్యలు చేపడతామన్నారు.

**నవంబరు 7న ఐఏబి సమావేశః**– నవంబర్ 7వ తేదీన జిల్లా నీటి పారుదల సలహా కమిటీ సమావేం కాకినాడలో జరుగుతుందని మంత్రి కన్నబాబు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా

ఇన్ చార్జి మంత్రి, జిల్లాలోని మంత్రులు కూడా పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో నీటి పారుదల ఆధునీకరణ పనులు , డ్రైన్లు మరియు కాలువలపై ఆక్రమణల తొలగింపు ప్రధాన అజెండాగా ఉంటాయని మంత్రి తెలిపారు.

ఈ సమావేశంలో డ్రైనేజి శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీనివాస్, ఈస్ట్రన్ డివిజన్ ఇఇ ఐవి సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

**<u>ఎపి స్టేట్ సీడ్స్ యం.డి. మంత్రితో భేటిః-</u>**

ఎ.పి.స్టేట్ సీడ్స్ యం.డి. శేఖర్ బాబు శనివారంనాడు రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి కురసాల కన్నబాబును కాకినాడలోని మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలసుకున్నారు. ఈ సందర్భంగా కురసాల కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో రబీ సీజన్ కు బొండాలు రకం బదులు తక్కువ కాలంలో పంట ఇచ్చే  ఫైన్ వెరైటీ సన్న రకాలను ప్రోత్సహించాలని, ఈ మేరకు రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. ఎ.పి.ఆయిల్ సీడ్స్ ద్వారా విత్తనాల పంపిణీస నాణ్యత., అధిక దిగుబడి వచ్చే వంగడాలు వంటి పలు అంశాలపై మంత్రి యం.డి.తో చర్చించారు.

( సమాచార శాఖ చే జారీ )